క్లుప్తంగా

గజలక్ష్మి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


గజలక్ష్మి అమ్మవారు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలో గజలక్ష్మి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రత్తకన్న గ్రామంలో దసరా అనంతరం వచ్చే పౌర్ణమి నుంచి గజలక్ష్మి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఆదివారం నుంచి తిరువీధి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

రాజేష్‌కు అభినందనలు


రాజేష్‌ను అభినందిస్తున్న ఐతమ్ కళాశాల డైరెక్టర్ నాగేశ్వరవు

టెక్కలి: విజయనగరం జేఎన్‌టీయూ యూనివర్శిటీ పాలక మండలి సభ్యునిగా టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ బుడుమూరు రాజేష్‌ను నియమించడం పట్ల శనివారం కళాశాల యాజమాన్య ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన రాజేష్‌ను పాలక మండలి సభ్యునిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్‌లు డి.విజయ్‌కుమార్, బి.వి.రమణ, డి.ఆజాద్, సీహెచ్.రమేష్, ఎం.జయమన్మధరావు, డి.యుగంధర్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి


మాట్లాడుతున్న క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్

ఇచ్ఛాపురం: నియోజకవర్గంలో క్రిస్టియన్ మైనారిటీలకు మౌలిక వసతులు సమకూర్చడానికి కృషిచేస్తానని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ అన్నారు. పట్టణంలోని క్రిస్టియన్ మైనారిటీ కార్యాలయంలో శనివారం చర్చి పాస్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్లంతా కలసికట్టుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ కార్యదర్శి పుల్లెల నాగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు పాల్, షాలేం, జాన్ తదితరులు పాల్గొన్నారు.

జాన్ అప్పారావుకు బిషప్ బిరుదు


అప్పారావుకు బిషప్ సర్టిఫికెట్ అందిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ పాస్టర్స్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్లివీధి జీఎస్ఎం బాప్టిస్ట్ చర్చిలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ ఫౌండర్, అధ్యక్షుడు బిషప్ గంజి ఆర్.ఎజ్రా ఆధ్వర్యంలో చర్చి మొదటి పాస్టర్ జాన్ అప్పారావుకు బిషప్ బిరుదునిచ్చి సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్‌పర్సన్ మీసాల సురేష్ బాబు, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ చైర్మన్ పత్తి అన్వేష్, టీడీపీ మైనారిటీ సెల్ ప్రతినిధి బోస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇరు వర్గాలపై కేసు నమోదు

కొటబొమ్మాళి: మండలం తులసిపేటకు చెందిన చిట్టి పవన్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు పోలాకి మండలం మూలపేటకు చెందిన వండాన వెంకటరమణ, వండాన శ్రీను, చింతు పాపారావు, చింతు ఎర్రయ్య, మరో ఇద్దరు వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మహమ్మద్ అలీ తెలిపారు. శనివారం తులసిపేటలో జరిగిన భూతగాదాలో తనను కులంపేరుతో దూషించి దాడి చేశారని పవన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదే తగాదాలో తమపై కూడా దాడి చేసి దూషించారని, అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించారంటూ వండాన శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్టి మునలయ్య, చిట్టి పవన్, చిట్టి సింహాచలం, చిట్టి రాము, చిట్టి అప్పన్న, చిట్టి మునలయ్య, దేవాది రామకృష్ణలపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్డీఓను కలిసిన నందిగాం తహశీల్దార్


ఆర్డీఓకు పుష్పగుచ్ఛం అందిస్తున్న తహశీల్దార్, డీటీ

కాశీబుగ్గ: పలాస ఆర్‌డీఓగా నియమితులైన భరత్‌నాయక్‌ను నందిగాం తహశీల్దారు పద్మావతి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు నొపడ భాగ్యలక్ష్మి, బీఆర్‌ఓలు పేరాడ యుగంధర్, తారకేశ్వరరావు, అనంతరావు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు నిరంతరం

- తొలగింపునకు తప్పుడు పత్రాలు ఇస్తే క్రిమినల్ చర్యలు
- 'సాక్షి'తో కొత్త ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి భరత్ నాయక్


భరత్ నాయక్, పలాస ఆర్డీఓ

కాశీబుగ్గ: ఓటరు నమోదు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పలాస రెవెన్యూ డివిజన్ అధికారి, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భరత్‌నాయక్ తెలిపారు. ఓటర్లు తొలగింపునకు తప్పుడు పత్రాలు ఇస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. పలాస నియోజకవర్గ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసిన సందర్భంగా 'సాక్షి'తో శనివారం ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

సాక్షి: పలాస నియోజకవర్గంలో ఓటర్ల ఎంతమంది?

ఆర్‌డీఓ: మొత్తం ఓటర్లు 2,12,252 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళా ఓటర్లు 1,08,055, పురుష ఓటర్లు 1,04,162, ఇతరులు 35 మంది. అభ్యంతరాలు పూర్తయ్యాక తుది జాబితా వెల్లడిస్తాం.

సాక్షి: ఎన్ని పోలింగ్ బూత్‌లు ఉన్నాయి?

ఆర్‌డీఓ: మొత్తం 284 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. ఒక్క మందస మండలంలోనే గిరిజన ప్రాంతాల కారణంగా 96 బూత్‌లు ఉన్నాయి. నవగాం పోలింగ్ కేంద్రం తొలగించి చిక్కిడిగాంలో కలిపాం.

సాక్షి: ఓటరు మార్పులు చేర్పులకు ఎంతవరకు గడువు ఉంది?

ఆర్‌డిఓ: ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన అనంతరం కటాఫ్ డేట్ వరకు నమోదు చేసుకునే వెసులుబాటు ఉంది. డిసెంబరు 9 వరకు ఓటరు చేర్పులు, మార్పులు చేసుకోవచ్చు. ఇందుకు బీఎల్‌ఓలను సంప్రదించాలి. 18 ఏళ్లు నిండిన వారు ఎన్‌వీఎస్‌పీ.ఇన్, సీఈఓఆంధ్రా.ఎన్‌ఐసీ.ఇన్ వెబ్ సైట్లలోనూ ఓటు నమోదు చేసుకోవచ్చు.

సాక్షి: సందేహాలు, సూచనలకు ఎవరిని సంప్రదించాలి..?

ఆర్‌డీఓ: ఓటర్ల జాబితాను ఆయా పంచాయతీల పోలింగ్ బూత్‌ల వద్ద అందుబాటులో ఉంచాం. 1950 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు.

సాక్షి: సర్వీస్ ఓట్లు ఎన్ని ఎన్నాయి..?

ఆర్‌డీఓ: జిల్లాలో అన్ని నియోజకవర్గాల కంటే పలాసలో 2,993 మంది కేంద్ర సాయుధ బలగాలు, ఇతర సర్వీసుల అధికారులు ఓటు హక్కు కలిగి ఉన్నారు.

ఎంపీకి ప్రజలే బుద్ధి చెబుతారు


కాశీబుగ్గ: అభివృద్ధి పోస్టర్లను విడుదల చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


మందస: మాట్లాడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

కాశీబుగ్గ: అభివృద్ధిని చూడలేక అనవసర విమర్శలు చేస్తున్న ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు ప్రజలే బుద్ధి చెబుతారని పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మందస మండలంలో శుక్రవారం మంత్రి అప్పలరాజుపై ఎంపీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పలాస రైల్వేస్టేషన్‌లో కుర్చీలు తప్ప ఎంపీ చేసిందేమీ లేదన్నారు. మంత్రి అప్పలరాజు చేసిన అభివృద్ధి పలాసకు వచ్చి చూస్తే అర్థమవుతుందన్నారు. కిడ్నీ రీసెర్చ్ సెంటర్, ఆస్పత్రి, రూ.700 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు, కాశీబుగ్గ ఎల్‌సీ గేటు ఆర్‌ఓఆర్ బ్రిడ్జ్, రోడ్ల విస్తరణ, విద్యారంగ అభివృద్ధి ఇవేవీ టీడీపీ నేతలకు కనిపించవా అని ప్రశ్నించారు. మీ హయాంలో జరిగిన ఒక్క అభివృద్ధి పనైనా చూపించాలని సవాల్ విసిరారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్, పట్టణ అధ్యక్షుడు సనపల సింహాచలం, పట్టణ అధికార ప్రతినిధులు గుజ్జు జోగారావు, శిష్టు గోపి, కో–ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్‌కుమార్, రోణంకి శ్రీనివాసరావు, పట్టణ జేసీఎ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం లేకనే ఉత్తర ప్రగల్భాలు..

మందస: ప్రజాక్షేత్రంలో బలంలేకపోవడంతో టీడీపీ నేతలు ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్నారని ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి దల్లి జానకిరావురెడ్డి, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ సాత్ర ఢిల్లీరావు, యువజన కార్యదర్శి శానాపతి కిషోర్‌కుమార్, సీనియర్ నాయకుడు చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, పట్టణ అధ్యక్షుడు సిందిరి జగన్ ధ్వజమెత్తారు. మందసలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ బిన్నళమదనాపురం సమీపంలో గత్యంతరంలేక ఎంపీ రామ్మోహన్నాయుడుని తీసుకువచ్చి సమావేశం ఏర్పాటు చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఈ ప్రాంతానికి అన్ని విధాలా న్యాయం జరిగిందన్నారు. ఫైఓవర్, ఆఫ్‌షోర్ పనులు కూడా జరుగుతున్నాయన్నారు. గతంలో పాలించిన టీడీపీ నాయకులు వీటిపై ఏం చేశారని ప్రశ్నించారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ, నీరు అందిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీకి నూకలు చెల్లిపోయాయని అన్నారు. సమావేశంలో వైఎస్సార్‌హెచ్‌యూ బోర్డు మెంబరు బత్తిని లక్ష్మణ్, సర్పంచ్‌లు కర్రి గోపాలకృష్ణ, దుంపల వైకుంఠరావు, మాజీ సర్పంచ్ మద్దిల రామారావు, పార్టీ నాయకులు దున్న హరికృష్ణ, సుగ్గు కోటి, తలగాన హరికృష్ణ, దువ్వు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం


మాదిగాపురంలో ఎండిన పొలాలను పరిశీలిస్తున్న పేరాడ తిలక్

నందిగాం: తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పంట పోయిన రైతులను ఆదుకుంటామని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శనివారం నందిగాం మండలం ఆనందపురం పంచాయతీ మాదిగాపురంలో ఎండిపోయిన వరి పంట పొలాలను ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, పలువురు, ఎంపీటీసీలు సర్పంచ్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. పంట పోయిన ప్రతి ఒక్కరి వివరాలు సేకరించి నందిగాంను కరువు మండలంగా ప్రకటించాలని ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. కార్యక్రమంలో లట్టిగాం పీఏసీఎస్ అధ్యక్షుడు కురమాన బాలకృష్ణారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, నాయకులు రోణంకి ధర్మారావు, కణితి రామచంద్రుడు, చిన్ని జోగారావు, అంబోడి విష్ణు, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, బోరు భద్ర సోమేశ్వరరావు, కణితి కేశవరావు, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

కరువు ప్రాంతంగా ప్రకటించాలి..

నందిగాం: టెక్కలి నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం నందిగాంలోని కొండలప్రాంతాల్లో ఎండిపోయిన పంటచేలను పరిశీలించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామమూర్తి, ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ గుడ్ల రామకృష్ణ, చిక్కాల గోవిందరావు, చింతు ఎర్రయ్య, ఎం.భుజంగరావు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల వితరణ


సరుకులు అందజేస్తున్న ఎంపీపీ నిమ్మనదాస్

సోంపేట: బారువ పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన పిట్ట సూర్యనారాయణ ఇల్లు ఇటీవల కాలిపోయింది. ఆ కుటుంబాన్ని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ శనివారం పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్ర రజనీ, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, ఉపసర్పంచ్ పెద్దింటి రాజు, పార్టీ నాయకులు అమర లోకనాథం, కర్రి సత్యం, కృష్ణ, మాధవరావు పాల్గొన్నారు.

31న మండల పరిషత్ సమావేశం

పలాస/కాశీబుగ్గ: పలాస మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 31న ఉదయం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రమేష్‌నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ ఉంగ ప్రవీణ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సభ్యులు, అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం ఈనెల 31న నిర్వహిస్తున్నట్లు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

పేదల ఆరోగ్యమే పరమావధి


సోంపేట: ఇస్కలపాలెంలో వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్


మందస: బహడపల్లిలో జగనన్న ఆరోగ్యసురక్షలో సేవలు అందిస్తున్న వైద్యులు

పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


నందిగాం: హరిదాసుపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న దువ్వాడ వాణి, పేరాడ తిలక్


కోటబొమ్మాళి: గంగరాం సచివాలయంలో వైద్యులతో మాట్లాడుతున్న కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి


కవిటి: వరకలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో మండల కన్వీనర్ కడియాల ప్రకాష్


వజ్రపుకొత్తూరు రూరల్: పల్లిసారధిలో వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు

సాగునీరు అందించాలని వినతి


కలెక్టర్‌కు విన్నవిస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో టెక్కలి నియోజకవర్గంలో పంటలు ఎండిపోయే పరిస్థితికి చేరుకున్నాయని, ఈ క్రమంలో ఎత్తిపోతల పథకాల ద్వారా సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి కోరారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌ను కలిసి నియోజకవర్గంలోని పలు ప్రధాన సమస్యలను విన్నవించారు.

నిందితులను శిక్షించాలి

టెక్కలి: కావలి సమీపంలో ఆటోనగర్ ప్రజారవాణా డిపో డ్రైవర్ ఆర్‌పీ.సింగ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టెక్కలి ఎస్ఎంయూ కార్యదర్శి బి.ధనుంజయ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డ్రైవర్ పై దాడిని ఖండిస్తూ ఆదివారం నల్లబ్యాడ్జీలతో నిరసన చేపడతామని ఆయన పేర్కొన్నారు.

• ప్రగతి బాటలో..


ఇటీవల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చిన్నకేదారికి వేసిన తారు రోడ్డు


గతంలో ముఖలింగాపురం పంచాయతీ చిన్నకేదారి రహదారి(ఫైల్)

టెక్కలి: గత టీడీపీ హయాంలో టెక్కలి మండలంలోని గిరిజన గ్రామాల్లో కనీస అవసరమైన రోడ్లు కూడా వేయలేదు. దీంతో ప్రజలు నరకయాతన అనుభవించారు. టెక్కలి మండలం ముఖలింగాపురం పంచాయతీ చిన్నకేదారి గ్రామానికి వెళ్లేందుకు రాళ్లదారే గతి. రోడ్డు వేస్తామని ఎన్నికల ముందు హడావుడి చేసి వదిలేశారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హాయాంలో సర్పంచ్ బందపల్లి రాకేష్ కృషితో సుమారు రూ.60 లక్షల ఐటీడీఏ నిధులతో తారురోడ్డు వేశారు. దీంతో గిరిజనుల హర్షం వ్యక్తం చేస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి


టెక్కలి రూరల్: రక్త దానం చేస్తున్న డీఎస్పీ, ఎస్‌ఐలు


కాశీబుగ్గ: రక్తదాన శిబిరంలో పాల్గొన్న కానిస్టేబుళ్లు

టెక్కలి రూరల్: రక్తదానం చేస్తే మరొకరికి ప్రాణదాతలు అవుతామని టెక్కలి డీఎస్పీ డి.బాలచంద్రారెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం టెక్కలి పోలీస్‌స్టేషన్ ఆవరణలో సబ్ డివిజన్ స్థాయి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పోలీసులతో పాటు యువకులు పాల్గొని 20 యూనిట్ల రక్తం దానం చేశారు. కార్యక్రమంలో టెక్కలి సీఐ సూర్యచంద్రమౌళి, ఎస్‌ఐ ఎల్.రామకృష్ణ, కిషోర్ వర్మ, మధుసూదనరావు, మహ్మద్ అమీర్ ఆలీ, బీఎస్‌జేఆర్ విద్యాసంస్థల అధినేత కోత మురళి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాశీబుగ్గ: అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కాశీబుగ్గ పోలీసు డివిజన్ కేంద్ర కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. కానిస్టేబుళ్లు, పాత్రికేయులు, వలంటీర్ నర్సిపురం మనోజ్‌కుమార్‌తో పాటు 62 మంది యువకులు రక్తదానం చేశారు.

హెచ్‌సీ కుటుంబానికి సాయం


చెక్ అందజేస్తున్న పోలీసు అసోసియేషన్ ప్రతినిధులు

కోటబొమ్మాళి: జిల్లా సాయుధ దళంలో పనిచేస్తూ అనారోగ్యంతో ఈ నెల 24న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ మృతిచెందారు. కోటబొమ్మాళి మండలం మంచాలపేటలో ఉంటున్న ఆయన కుటుంబాన్ని జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం పరామర్శించి తక్షణ సహాయ నిధి కింద రూ.లక్ష చెక్ అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఆర్.కృష్ణంనాయుడు, కె.భుజంగరావు, నర్సింహులు, రాష్ట్ర అసోసియేషన్ సహాయ కార్యదర్శి కె.రాధాకృష్ణ, మాజీ ప్రెసిడెంట్ కెల్లి అప్పన్న, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

త్వరితగతిన భూముల రీసర్వే


గొల్లమాకన్నపల్లిలో భూముల రీసర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో భరత్‌నాయక్

పలాస: మండలంలో జరుగుతున్న భూముల రీసర్వే కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని పలాస ఆర్డీవో భరత్‌నాయక్ చెప్పారు. శనివారం పలాసలో ఆర్డీవో సుడిగాలి పర్యటన చేశారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయానికి స్థల పరిశీలన అనంతరం బొడ్డపాడు రెవిన్యూ పరిధిలో నిర్మించిన టిడ్కో ఇళ్లు, కిడ్నీ రీసెర్చ్ సెంటరును పరిశీలించారు. గొల్లమాకన్నపల్లిలో జరుగుతున్న భూముల రీసర్వేపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దారు మధుసూదనరావు, వీఆర్‌ఓ ఎర్రయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గౌరీపౌర్ణమి వేడుకలు


మాణిక్యపురంలో గజముద్దను ఊరేగిస్తున్న సర్పంచ్ లలితాసాహూ

కవిటి/ఇచ్ఛాపురం రూరల్: మాణిక్యపురంలో గౌరీపౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో మాణిక్యపురం సర్పంచ్ లలితాసాహూ, ఎంపీటీసీ సత్యవతిసాహూ పాల్గొన్నారు. కాగా, ఆంధ్రా ఒడిశా సరిహద్దు గ్రామాల్లో ఒరియా మాట్లాడే వారికి గౌరీపౌర్ణమి ముగిసిన తర్వాత రోజునుంచి కార్తీకమాస దీక్షలు ప్రారంభమవుతాయి. ఇచ్ఛాపురం మండలం బూర్జపాడు, కేశుపురం, సన్యాసిపుట్టుగ, నీలాపుపుట్టుగ, కొఠారీ, ఈదుపురం తదితర గ్రామాల్లో మేళతాళాలు, బాణసంచాలతో నందెన్న విగ్రహాన్ని ఊరేగించారు.

యాత్రను విజయవంతం చేయండి


సమావేశంలో చర్చిస్తున్న మండల కమిటీ నాయకులు

పలాస: త్వరలో పలాసలో జరగనున్న సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల కమిటీ అధ్యక్షుడు, పి.ఎ.సి.ఎస్.అధ్యక్షుడు పైల చిట్టిబాబు కోరారు. ఈ మేరకు శనివారం రెంటికోట, లొత్తూరు పంచాయతీల్లో కార్యకర్తలతో శనివారం సన్నాహక సవేశాలు నిర్వహించారు. ఆయనతో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, మండల సచివాలయ కార్యదర్శి దువ్వాడ రవి, నాయకులు ఉన్నారు.

అమృత్ మహోత్సవ్‌కు పితాతొళి ఫీల్డ్ అసిస్టెంట్


చలపతిరావుకు కలశాన్ని అందజేస్తున్న అధికారులు

మందస: పితాతొళి పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ చింతాడ చలపతిరావు ఆజాదీకీ అమృత్‌మహోత్సవ్‌కు ఎంపికయ్యారు. మేరాదేశ్, మేరామట్టి కార్యక్రమంలో భాగంగా 41 పంచాయతీల్లో సేకరించిన మట్టి, బియ్యం కలశంలో పట్టుకుని, శనివారం న్యూఢిల్లీ పయనమయ్యారు. ఈ కలశాన్ని ఎంపీడీఓ తిరుమలరావు, ఏఓ రుష్యేశ్వరరావు, ఏపీఓ బి.వి.హరికృష్ణ, సిబ్బంది జీరు పాపారావు, బైపల్లి మోహనరావు, ఎస్.మనోజ్‌కుమార్ అందించి అభినందనలు తెలిపారు.

కొత్తమ్మతల్లి ఆలయం మూసివేత

కోటబొమ్మాళి: చంద్రగ్రహణం నేపథ్యంలో శనివారం రాత్రి కొత్తమ్మతల్లి ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు ఈఓ వి.రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం ఉదయం శుద్ధి కార్యక్రమాల అనంతరం తిరిగి ఆలయాన్ని తెరుస్తామని ఈఓ పేర్కొన్నారు.